# క్యాటగిరీ : ఎక్సెలెన్స్ ఇన్ ఫార్మింగ్

**విజేత పేరు :** చెరుకూరి రామారావు

---

ప్లేస్ : కోయచెలక గ్రామం , ఖమ్మం జిల్లా

## ప్రొఫైల్:

రసాయనిక ఎరువులు ,క్రిమిసంహార మందులతో పండించే ఆకుకూరలు, కూరగాయలు , వివిధ పళ్ళు ప్రజల ఆరోగ్యం మీద తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి . ఈ విషయం పై అవగాహన పెంచుకున్న ఖమ్మం జిల్లాకు చెందిన రైతు చెరుకూరి రామారావు గారు సేంద్రియ పద్దతులలో వ్యవసాయం చేసి అధిక దిగుబడులను సాధించారు .

రసాయనల వాడకుండా 20 ఎకరాలలో వివిధ ఆకుకూరలు, కూరగాయలు , పళ్ళు పండిస్తూ తోటి రైతులకి ఆదర్శం గా నిలుస్తున్నారు .

కూలీలా మీద ఆధార పడకుండా రామారావు కుటుంబ సభ్యులు అందరు రోజు అంతా పొలం లో పని చేస్తారు

చేతికి వచ్చిన పంటను వీరే స్వయంగా మార్కెటింగ్ చేసుకుంటారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం సాధిస్తూ జిల్లా స్థాయి లో ఉత్తమ రైతు గా గుర్తింపు పొందారు .

చెరుకు పంటకు సరైన గిట్టుబాటు ధర లేదు అని తానే రసం తీసి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్ ద్వారా మంచి లాభాలను పొందారు.

కేవలం సేంద్రియ వ్యవసాయం మీదనే 6 ఎకరాల నుండి 20 ఎకరాలవరకు సంపాదించారు .సమాజానికి నాణ్యమైన ,ఆరోగ్యమైన ఆహార ఉత్పతులను అందించడమే తన ఆశయం అని చెప్తున్నారు ఈ ఆధునిక రైతు .

ప్రజలకు నాణ్యమైన పంట ఉత్పతులు అందించేందుకు కృషి చేస్తున్న రామారావు గారి ఎక్సెలెన్స్ ఇన్ ఫార్మింగ్ అవార్డు తో సత్కరిస్తుంది సాక్షి మీడియా గ్రూప్ .